## విప్లవాత్మక మార్పులకు ప్రభుత్వం శ్రీకారం

జిన్నారం, జూన్ 19 : విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. మనఊరు-మనబడి పథకం ద్వారా కిష్టయ్యపల్లి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఆధునీకరించిన పాఠశాల భవనాన్ని ఎమ్మెల్యే సోమవారం ప్రారంభించారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా పాఠశాలలో ఎమ్మెల్యే మొక్కలు నాటారు. అనంతరం జిన్నారంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థుల సౌకర్యార్థం జిన్నారం నుంచి పాఠశాల వరకు న్యూలాండ్ పరిశ్రమ సహకారంతో బస్సు సర్వీసును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మనఊరు-మనబడి పథకం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో అత్యాధునిక మౌలిక వసతులు సమకూరుస్తున్నామన్నారు. కార్యక్రమంలో జడ్పీవైస్ చైర్మన్ ప్రభాకర్, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు వెంకటేశంగౌడ్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు లావణ్యనరేశ్, జనాబాయి, తహసీల్దార్ దశరథ్‌సింగ్ రాథోడ్, ఎంపీడీవో రాములు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజేశ్, న్యూలాండ్ పరిశ్రమ ప్రతినిధులు పాల్గొన్నారు.



ప్రభుత్వ పాఠశాల వద్ద విద్యార్థుల కోసం బస్సును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

## మౌలిక సదుపాయాల కల్పనలో రాజీ పడేది లేదు

అమీన్‌పూర్, జూన్ 19 : అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలో ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్నా వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి తెలిపారు. సోమవారం మున్సిపాలిటీలోని 24వ వార్డు మల్లికార్జున హిల్స్‌లో సుమారు రూ. 50లక్షల వ్యయంతో నిర్మించనున్న అండర్‌గ్రౌండ్ డ్రైనేజీకి ఆయన వైస్ చైర్మన్ నందారం నర్సింహగౌడ్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా తుమ్మల పాండురంగారెడ్డి మాట్లాడుతూ ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పనలో ఎలాంటి రాజీలేకుండా కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రజల సహకారంతో అన్ని పనులను పూర్తి చేస్తున్నామన్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు పూర్తయిన వెంటనే సీసీ రోడ్లను నిర్మిస్తామని తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు పద్మావతి గోపి, కృష్ణ, కో-ఆప్షన్ సభ్యుడు రాములు, మాజీ ఉప సర్పంచ్ చంద్రశేఖర్, బీఆర్ఎస్ నాయకులు ఉపేందర్‌రెడ్డి, రమేశ్‌గౌడ్, కొల్లూరు గోపా ల్, దాస్, కాలనీ అధ్యక్షుడు నర్సింహులు, ఉపాధ్యక్షుడు రాంబాబు, జనరల్ సెక్రటరీ శ్రీకాంత్‌రెడ్డి, జాయింట్ సెక్రెటరీ రాజు, ట్రెజరీ శివకుమార్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.




అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న తుమ్మల పాండురంగారెడ్డి

## ఇంటింటి సర్వే పక్కాగా నిర్వహించాలి

సంగారెడ్డి, జూన్ 19 : రాష్ట్రంలో ఎన్నికలకు కేంద్ర ఎన్నికల సంఘం తేదీలు ఖరారు చేయడంతో ప్రభుత్వం ఓటరు జాబితాపై ప్రత్యేక దృష్టి పెట్టిందని, క్షేత్రస్థాయిలో ఓటరు లిస్టును పక్కాగా సర్వే చేసేందుకు బీఎల్ఓలతో అవగాహన సదస్సు ఏర్పాటు చేశామని తహసీల్దార్ విజయకుమార్ తెలిపారు. సోమవారం పట్టణంలోని టీఎన్జీవో భవన్‌లో బీఎల్‌వోలు, సూపర్‌వైజర్లతో ఇంటింటి సర్వే పక్కాగా నిర్వహించాలని అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ బీఎల్‌వోలు ఇంటింటి సర్వే చేసి ఓటరు జాబితా నివేదికలు పక్కాగా ఉండాలని సూచించారు. తప్పులు జరుగకుండా ఓటరు లిస్టును తయారు చేసి జిల్లా అధికారులకు నివేదికలు సమర్పించాలన్నారు. సమావేశంలో నాయబ్ తహసీల్దార్ విజయలక్ష్మి, ఆర్ఐ ప్రవీణకుమార్‌రెడ్డి, కార్యాలయ సిబ్బంది, సూపర్‌వైజర్లు, బూత్ లెవల్ అధికారులు పాల్గొన్నారు.

## సీఎం సభను విజయవంతం చేయాలి

జిన్నారం, జూన్ 19: ఈ నెల 22న పటాన్‌చెరు పట్టణంలో జరిగే సీఎం కేసీఆర్ పర్యటనను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి పార్టీ నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సోమవారం ఊట్ల గ్రామ శివారులోని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజేశ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ముఖ్య నాయకుల సమావేశంలో పాల్గొని సీఎం కేసీఆర్ పర్యటనపై నాయకులకు దిశా నిర్దేశం చేశారు. పటాన్‌చెరు పట్టణంలో సీఎం కేసీఆర్ అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేయనున్నారని, వారికి ఘన స్వాగతం పలుకాలని తెలిపారు. కార్యక్రమంలో జడ్పీవైస్ చైర్మన్ ప్రభాకర్, జిల్లా నాయకుడు వెంకటేశంగౌడ్, సర్పంచ్‌లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యారంగ బలోపేతానికి సీఎం కేసీఆర్ కృషి

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి
- అర్బన్ కాలనీ, బీసీ కాలనీల్లోని పాఠశాలలో అభివృద్ధి పనులు ప్రారంభం

బొల్లారం, జూన్ 19: విద్యా వ్యవస్థను బలోపేతం చేయడమే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని అర్బన్ కాలనీ, బీసీ కాలనీల్లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మనఊరు-మనబడి కార్యక్రమం కింద ఏర్పాటు చేసిన మౌలిక వసతులను చైర్‌పర్సన్ కొలన్ రోజాబాల్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యాభివృద్ధి కోసం సీఎం కేసీఆర్ మానస పుత్రికలాంటి 'మనఊరు-మనబడి' కార్యక్రమం చేపట్టి ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులను కల్పించాలనే ఉద్దేశంతో మొదటి విడుతలో అభివృద్ధి చేసినట్లు తెలిపారు. మున్సిపల్‌లో మనఊరు-మనబడి పథకంలో ఎంపికైనా రెండు పాఠశాలలను ప్రభుత్వం అత్యాధునిక వసతులతో ప్రైవేటు పాఠశాలలకు దీటుగా తీర్చిదిద్దుతున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. పిల్లలందరూ పాఠశాలకు వచ్చి బాగా చదువాలన్నారు. ప్రభుత్వం 12రకాల మౌలిక సదుపాయాలు, మరమ్మతుల కోసం పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేస్తోందని చెప్పారు. డ్యూయల్ డెస్క్ బెంచులు, గ్రీన్ బోర్డులు, విద్యుదీకరణ, టాయిలెట్లు నిర్మాణం, కిచెన్ గదుల నిర్మాణం, తాగునీటి ట్యాంకుల నిర్మాణం వంటి సదుపాయాలను ప్రభుత్వ పాఠశాలల్లో కల్పిస్తుందని తెలిపారు. సెలవులు వస్తే పాఠశాల ఆవరణ ఎలాంటి చెత్తాచెదారం ఉండకుండా, ఇతరులు ఎవ్వరూ కూడా కాంపౌండ్‌లోకి రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అనంతరం ఎమ్మెల్యేను ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అనిల్‌కుమార్‌రెడ్డి, కమిషనర్ రాజేంద్రకుమార్, బీఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు చంద్రారెడ్డి, పార్టీ మున్సిపల్ శాఖ అధ్యక్షుడు హన్మంత్‌రెడ్డి, కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, ఇన్‌చార్జి విద్యాధికారి విజయ, రాష్ట్ర కార్మిక నాయకులు వరప్రసాద్‌రెడ్డి, అధికారులు, హెచ్‌ఎంలు శశిధర్, సత్యనారాయణ, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



బొల్లారం : బీసీ కాలనీలోని ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన మౌలిక వసతులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

### విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు

అమీన్‌పూర్, జూన్ 19 : ప్రభుత్వ విద్యారంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ మనఊరు-మనబడి కార్యక్రమం ప్రారంభించారని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. అమీన్‌పూర్ మండలంలోని బీరంగూడ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో రూ. 14.50 లక్షల వ్యయంతో మనఊరు-మనబడి పథకంలో భాగంగా పూర్తి చేసిన పలు అభివృద్ధి పనులను స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనఊరు-మనబడి పథకం ద్వారా ప్రభుత్వ పాఠశాలలో అత్యాధునికు మౌలిక వసతులను కల్పిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రూ.7వేల కోట్లతో కార్యక్రమాన్ని అమలు చేస్తుందన్నారు.

పటాన్‌చెరు నియోజకవర్గం పరిధిలో మొదటి విడుతలో 55పాఠశాలలను ఎంపిక చేసి పనులు పూర్తి చేశామని తెలిపారు. ప్రతి పాఠశాలలో ప్రధానంగా నీటి సౌకర్యంతో కూడిన టాయిలెట్లు, విద్యుద్దీకరణ, తాగునీటి సరఫరా, విద్యార్థులు, సిబ్బందికి సరిపడే ఫర్నిచర్, పాఠశాల మొత్తం పెయింటింగ్, గ్రీన్ చాక్ బోర్డులు, ప్రహరీ, కిచెన్ షెడ్లు, శిథిలమైన గదుల స్థానంలో కొత్త క్లాస్ రూమ్‌లు, ఉన్నత పాఠశాలల్లో డైనింగ్ హాల్స్, డిజిటల్ తరగతి గదులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండు రంగారెడ్డి, వైస్ చైర్మన్ నర్సింహగౌడ్, మండల విద్యాధికారి రాథోడ్, ఆయా వార్డుల కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు సీనియర్ నాయకులు పాల్గొన్నారు.



అమీన్‌పూర్ : పాఠశాలలో పూర్తి చేసిన అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

# పండుగలా హరితోత్సవం

సంగారెడ్డి న్యూస్ నెట్‌వర్క్, జూన్ 19 : పండుగ వాతావరణంలో హరితోత్సవాన్ని ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు గ్రామలు, పట్టణాల్లో వైభవంగా నిర్వహించారు. హరితహారంతో పరిసరాలన్ని పచ్చదనంతో వెల్లి విరుస్తున్నాయని కార్పొరేటర్లు అన్నారు. పంచాయతీల ఆధ్వర్యంలో, పాఠశాలల్లో విరివిగా మొక్కలు నాటారు. జిన్నారంలోని గిరిజన గురుకుల పాఠశాల విశాలమైన ఆవరణలో ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా రెండు వేల మొక్కలు నాటేందుకు ఏర్పాట్లు చేశారు. సంగారెడ్డి పట్టణంలోని జిల్లా గ్రంథాలయ సంస్థ ఆవరణలో చైర్మన్ నరహరిరెడ్డి ఆధ్వర్యంలో టీఎస్‌హెచ్‌డీసీ చైర్మన్ చింతాప్రభాకర్ మొక్కలు పాటి నీళ్లు పోశారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని చింతా ప్రభాకర్ పిలుపునిచ్చారు. సోమవారం సదాశివపేట మండలంలోని తంగెడపల్లిలో హరిత దినోత్సవంలో పాల్గొన్నారు. కొండాపూర్‌లో హరితోత్సవ కార్యక్రమానికి ఉమ్మడి జిల్లా డీసీసీబీ వైస్ చైర్మన్ పట్నం మాణిక్యం హాజరై మొక్కలు నాటారు.





బొల్లారం : అధికారులతో కలిసి మొక్కలు నాటి నీరు పోస్తున్న బీఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకుడు, కౌన్సిలర్ చంద్రారెడ్డి

సదాశివపేట : తంగెడపల్లిలోని హరితోత్సవంలో పాల్గొన్న చేనేత అభివృద్ధి సంస్థ చైర్మన్ చింతా ప్రభాకర్



రామచంద్రాపురం : భెల్ జడ్పీహెచ్ఎస్‌లో మొక్కను నాటిన కార్పొరేటర్ సింధూఆదర్శ్‌రెడ్డి



రామచంద్రాపురం : ఆర్సీపురంలో మొక్కను నాటి నీరు పోస్తున్న కార్పొరేటర్ పుష్పానగేశ్



సంగారెడ్డి : మొక్కలు నాటిన టీఎస్‌హెచ్‌డీసీ చైర్మన్ చింతా ప్రభాకర్, ప్రజాప్రతినిధులు